శుభ తెలంగాణ

RNI-TELTEL/2017/72695

28 జూన్ 2023

బుధవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :113

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# ఈటల హత్యకు కౌశిక్ రెడ్డి కుట్ర చేస్తున్నారు



- తన భర్తను చంపేందుకు కుట్రలు జరుగుతున్నాయన్న జమున
- హత్యకు రూ. 20 కోట్లు ఖర్చు చేస్తానని కౌశిక్ రెడ్డి చెప్పినట్టు తెలిసిందని వ్యాఖ్య
- కేసీఆర్ అండ చూసుకుని రెచ్చిపోతున్నారన్న జమున

హైదరాబాద్(శుభ తెలంగాణ): బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ భార్య ఈటల జమున సంచలన వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఈటలను చంపేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఈటల హత్యకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి కుట్ర చేస్తున్నారని చెప్పారు. తన భర్త హత్యకు రూ. 20 కోట్లు ఖర్చు చేస్తానని కౌశిక్ రెడ్డి చెప్పినట్టు తనకు తెలిసిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అండ చూసుకుని కౌశిక్ రెడ్డి రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. పదవుల కోసం ఈటల తలవంచరని అన్నారు. ఈటల బీజేపీలోనే ఉంటారని... ఆయన పార్టీ మారుతారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని చెప్పారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు. జమున వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

# తెలంగాణ అభివృద్ధి సాధ్యమైనపుడు మహారాష్ట్రలో ఎందుకు కాదు?

- తాను ఎవరికీ ఏ టీమ్, బీ టీమ్ కాదన్న బీఆర్ఎస్ చీఫ్
- మహారాష్ట్రలోని సర్కోలీలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగం
- బీఆర్ఎస్ అంటే భారత్ పరివర్తన్ పార్టీ అని వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేవలం ఐదారు సంవత్సరాల కాలంలోనే తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోం దని బీఆర్ఎస్ చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. అలాంటిది అన్ని వనరులు పుష్కలంగా ఉన్న మహారాష్ట్ర మాత్రం అభివృద్ధిలో వెనుకబడడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వనరులను ఉపయోగించు కుని ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. మంగళవారం మహారాష్ట్రలోని సర్కోలిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీటీమ్ అని ప్రచారం చేస్తున్నారని, తాను ఎవరికీ ఏ టీమ్ కాదు, బీ టీమ్ కాదని స్పష్టం చేశారు. రైతులంతా బీఆర్ఎస్ తో ఉంటే మిగతా పార్టీలే మనకు బీ టీమ్ లుగా మారుతాయని చెప్పారు. బీఆర్ఎస్ అంటే భారత్

వివరాలు 2లో..

# కేటీఆర్‌ను ప్రమోట్ చేస్తున్నట్లుగా ఉంది

- అన్ని కులాలకు భవనాలు కట్టి ఇస్లామిక్ సెంటర్ ఎందుకు కట్టలేదని ప్రశ్న
- ఉస్మానియా ఆసుపత్రిని పట్టించుకోలేదని విమర్శ
- మెట్రో రైలును పాతబస్తీ వరకు ఎందుకు నిర్మించలేదని ప్రశ్న
- తెలంగాణలో మతతత్వం పెరుగుతోందన్న అసద్



వివరాలు 2లో..

# కేసీఆర్‌కు ఓటు వేయొద్దు.. బీజేపీయే గెలుస్తుంది

- ఇంటింటికి, వాడవాడకు బీజేపీని తీసుకు వెళ్తామన్న ఈటల
- కేసీఆర్ అబద్ధపు ప్రచారాలు చేయవద్దని హితవు
- కేసీఆర్ మాటలకు, చేతలకు పొంతన లేదని సామాన్యులకు అర్థమైందన్న ఈటల
- ముదిరాజ్ లకు ఆస్తులు, అంతస్తులు లేకున్నా ఆత్మగౌరవముందని వ్యాఖ్య



వివరాలు 2లో..



# కేసీఆర్ బిడ్డ బాగుండాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి

## కేసీఆర్ కుటుంబంపై మోదీ డైరెక్ట్ అటాక్

- కేసీఆర్ కూతురుకు మేలు చేయాలంటే బీఆర్ఎస్ కు ఓటు వేయాలన్న మోదీ
- మీ కుటుంబ సభ్యులకు మేలు జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని వ్యాఖ్య
- భోపాల్ సభలో కేసీఆర్ ను టార్గెట్ చేసిన మోదీ

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుం బాన్ని టార్గెట్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా విమర్శ లు గుప్పించారు. కేసీఆర్ కూతురు కవితకు లాభం చేయాల నుకుంటే బీఆర్ఎస్ కు ఓటు వేయాలని, మీ కుటుంబ సభ్యులకు మంచి జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు

వివరాలు 2లో..

# 120 రోజుల రోడ్ మ్యాప్

## తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

తెలంగాణలో అవినీతి ఆకాశానికి..అభివృద్ధి పాతాళంలోకి..





- ఎన్నికలకు ఎలా ముందుకు సాగాలనే అంశంపై చర్చించినట్లు వెల్లడి
- తెలంగాణలో కేసీఆర్ పాలనలో అవినీతి పేట్రేగిపోయిందని ఆరోపణ
- ముఖ్య నాయకులం కలిసి బీఆర్ఎస్ ను గద్దె దించేందుకు సన్నద్ధులమవుతామని వ్యాఖ్య

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ఎన్నికల కార్యాచరణను కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. 120 రోజుల్లో నిర్వహించబడే తెలంగాణ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు మొదలు పెట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ కార్యచరణలో భాగంగా బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడతామన్నారు. అలాగే కేంద్రంలో బీజేపీ అధికార దుర్వినియోగాన్ని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ఈ మేరకు కాంగ్రెస్ స్ట్రాటజీ కమిటీలో ఈ అంశాలపై చర్చించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. కర్ణాటకలో ఏ ఫార్ములాతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందో అదే ఫార్ములాను తెలంగాణలో అమలు చేయబోతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏం చేయనుందన్న దానిపై స్ట్రాటజీ మీటింగ్ లో చర్చించామని..అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల అభివృద్ధిపై ప్రత్యేక చర్చ జరిగిందన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన అవినీతి మయమైందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అవినీతి ఆకాశానికి పెరిగితే అభివృద్ధి పాతాళంలోకి పడిపోయిందన్నారు. ముఖ్యమైన నాయకులు అందరూ కలిసి బీఆర్ఎస్ ను గద్దె దించేందుకు కృషి చేస్తామని చెప్పారు.


# కేసీఆర్ ను గద్దె దించడమే లక్ష్యంగా పని చేయాలి

- తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహ కమిటీ భేటీ: ఖర్గే, రాహుల్ గాంధీ హాజరు
- వ్యూహ కమిటీ భేటీలో ఖర్గే, రాహుల్ తో పాటు ఠాక్రే
- తెలంగాణ నాయకులకు, సీనియర్లకు దిశా నిర్దేశనం
- పదిహేనుమందికి మాత్రమే పిలుపు
- కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని రాహుల్ గాంధీ, ఖర్గే వెల్లడి!
- బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉంటాయని చెప్పిన అగ్రనేతలు

వివరాలు 2లో..



# అదానీ గ్రూప్ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టింది



- హిండెన్ బర్గ్ నివేదికపై వాటాదారులకు గౌతమ్ అదానీ సందేశం
- సంస్థను అప్రతిష్ఠపాలు చేసి దెబ్బతీసేందుకు హిండెన్ బర్గ్ తప్పుడు సమాచారం వండి వార్చిందన్న అదానీ
- హిండెన్ బర్గ్ నివేదిక కారణంగా ఫాలో ఆన్ పబ్లిక్ ను వెనక్కి తీసుకున్నామని వెల్లడి

వివరాలు 2లో..

# 20 లక్షల కోట్ల కుంభకోణం గ్యారెంటీ

## ప్రతిపక్షాల భేటీపై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు

- ఈ మధ్య ‘గ్యారెంటీ’ అనే మాట ఎక్కువగా వినినిపిస్తోందన్న ప్రధాని
- కాంగ్రెస్ ఒక్కటే లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని విమర్శ
- ప్రతిపక్షాలకు స్కామ్‌ల అనుభవం మాత్రమే ఉందని ఎద్దేవా



వివరాలు 2లో..

# పదవీ విరమణ రోజున 65 తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి

- ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ ముక్తా గుప్తా రికార్డు
- ఒకదాని వెంట ఒకటి వేగంగా విచారణ, తీర్పులు
- సందడిగా మారిన కోర్టు ప్రాంగణం

వివరాలు 2లో..



# కేసీఆర్ ను గద్దె దించడమే లక్ష్యంగా పని చేయాలి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుపై తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తేల్చి చెప్పారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. స్ట్రాటెజీ కమిటీ సమావేశం అనంతరం వీహెచ్, మధుయాష్కీ గౌడ్, మల్లు భట్టి విక్రమార్క తదితరులు మాట్లాడారు. బీఆర్ఎస్ తో పొత్తు ఉండదని రాహుల్ తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. వచ్చే ఐదు రోజుల్లో పదవులు అన్నీ భర్తీ చేస్తామని చెప్పారని, ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, నాయకులు అందరూ ఏకతాటిపై నడవాలని సూచించారని చెప్పారు. కేసీఆర్ తీసుకువచ్చిన ధరణిపై కమిటీ వేయాలని రాహుల్ నిర్ణించారు.
కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని రాహుల్ గాంధీతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కూడా నేతలకు స్పష్టం చేశారని చెబుతున్నారు. బీఆర్ఎస్ ను గద్దె దించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను పొత్తుకు అవకాశం లేదని, జాతీయ కూటమిలోను బీఆర్ఎస్ కు చోటులేదని ఖర్గే ఈ సమావేశంలో చెప్పారని అంటున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉంటాయని కాంగ్రెస్ అగ్రనేతలు చెప్పారు.

**బీజేపీ దుష్ప్రచారం**

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని బీజేపీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ తో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. పొత్తు ఉండదని ఖర్గే చెప్పారని వీహెచ్ అన్నారు.

**కర్ణాటకలో వచ్చిన ఫలితాలే**

కర్ణాటకలో వచ్చిన ఫలితాలే తెలంగాణలో వస్తాయని మల్లుభట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పారు. నిరుద్యోగులకు వార్షిక క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతామని, ఇల్లులేని వారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. భూమిలేని పేదలకు ఏడాదికి రూ.12,500 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరపున బీమా అందిస్తామన్నారు. ధరణి పోర్టల్ పై పోరాటం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు, క్వార్టర్ ఖాళీ చేయించడం అంతా దురుద్దేశ్యంతో జరిగిందన్నారు. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అన్నారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటనతో బీజేపీ, బీఆర్ఎస్ బంధం బయటపడిందన్నారు.

# కేసీఆర్‌కు ఓటు వేయొద్దు.. బీజేపీయే గెలుస్తుంది

**హైదరాబాద్ :** తెలంగాణలో ఈ పార్టీ గెలుస్తుంది.. ఆ పార్టీ గెలుస్తుందని అంటున్నారని.. కానీ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ ఎక్కువగా గెలుస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణలో ఇంటింటికి, వాడవాడకు బీజేపీని తీసుకు వెళ్తామన్నారు. బీజేపీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ప్రజల ఆశీర్వాదంతో కమలం పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కు డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈసారి కేసీఆర్ కు ఓటువేయవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ఇప్పటికైనా భూమి మీదకు రావాలని, మీడియాను, పేపర్ ను దగ్గర పెట్టుకొని అబద్ధపు ప్రచారాలు చేయవద్దని సూచించారు. కేసీఆర్ మాటలకు, చేతలకు పొంతన లేదని సామాన్య ప్రజలకు కూడా అర్థమైందన్నారు. అందుకే ఆయనకు కర్రు కాల్చి వాత పెట్టాలని నిర్ణయానికి వచ్చారన్నారు. తనకు పోలీసుల రక్షణ కంటే ప్రజల రక్షణే ఉందన్నారు. ధరణి వచ్చాక పేదల భూములు మాయమవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ కు ధరణి డబ్బుల పంటను పండించిందన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. ధరణి వచ్చాక బ్రోకర్లు బాగా పెరిగిపోయారని, కౌలు రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజలపై దౌర్జన్యం పెరుగుతోందన్నారు.
ముదిరాజ్ లను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి చేసినట్లుగా వచ్చిన వీడియోపై కూడా ఈటల స్పందించారు. అన్ని కులాలను వారు అలాగే
మాట్లాడుతారని, ముదిరాజ్ ల వీడియో మాత్రం బయటపడిందని చెప్పారు. ముదిరాజ్ లకు ఆస్తులు, అంతస్తులు ఉండకపోవచ్చు.. కానీ ఆత్మగౌరవం ఉందన్నారు. వారితో పెట్టుకుంటే మాడిమసి అవుతారని శాపనార్థాలు పెట్టారు. ముదిరాజ్ లపై చేసిన వ్యాఖ్యలకు గాను కేసీఆర్ కూడా క్షమాపణ చెప్పాలన్నారు. ఎందుకంటే వారి ఆత్మగౌరవం మీద కొట్టే ప్రయత్నం జరిగిందన్నారు. ఏ వర్గాల ఓట్లతో గెలిచారో వారినే అవమానించేలా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.


# వారాహి అట్టర్ ఫ్లాప్..: ఎవరన్నారో తెలుసా?




జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న వారాహి యాత్ర తూర్పు గోదావరి జిల్లాలో పూర్తి చేసుకుని.. పశ్చిమ గోదావరి లోకి ప్రవేశించింది. అయితే.. తూర్పు గోదావరి లో ఈ యాత్ర విజయవంతం అయిందని జనసేన నేతలు చెప్పుకొచ్చారు. అంతేకాదు.. దీనికి సంబంధించి సోషల్ మీడియా లోనూ.. సాధారణ మీడియా లోనూ వచ్చిన ఫొటోలు వీడియోలు కూడా.. ఈ యాత్ర ఎంత విజయవంతం అయిందనడానికి తార్కాణంగా నిలిచాయని ఆ పార్టీ నేతలు చెప్పారు. అయితే.. తాజాగా వారాహి యాత్ర అట్టర్ ఫ్లాప్ అయిందని వైసీపీ నాయకుడుడిప్యూటీ సీఎం.. కొట్టు సత్య నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. అంతేకాదు.. ఏకంగా పవన్ పైనా తీవ్ర విమర్శలు గుప్పించారు. "పవన్ ప్రసంగాలు విన్నాను. అవి ఆయన ఉన్మాదానికి తార్కాణంగా ఉన్నాయి. పవన్ ఉన్మాదికి ఎక్కువ.. పిచ్చోడికి తక్కువ అని నిరూపించుకున్నాడు" అని కొట్టు సంచలన వ్యాఖ్యలు చేశారు.
జగన్ అంటే.. వీరికి గిట్టడం లేదని.. అనేక మంచి పనులు చేస్తున్న ప్రభుత్వం పై ఒక్క ప్రశంసైనా కురిపించారా? అని ప్రశ్నించారు. లలోపాలు ఉంటే.. ప్రభుత్వానికి మొమరాండం రూపం లో ఇవ్వొచ్చని.. ఒక పార్టీ నాయకుడిగా పవన్ కు బాధ్యత ఉందని ఆయన చెప్పారు.కానీ జగన్ ప్రభుత్వం పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
పవన్ తనను తాను విప్లవ కారుడునని చెప్పుకుంటారని గోదావరి జిల్లాల్లో ఒక్క సీటు కూడా వైసీపీకి రాకుండా అడ్డుకుంటారా? మేము కూడా చూస్తాం.. ఎలా రాదో.. అని మంత్రి కొట్టు ఒకింత సీరియస్ గానే వ్యాఖ్యానించారు. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పై పవన్ చేసిన ఆరోపణల వల్ల కాపుల మనోభావాలు దెబ్బతిన్నాయని కొట్టు అన్నారు. పవన్ తిరిగేదంతా కాపు సామాజిక వర్గాలు ఉండే ప్రాంతాలేనని వారి మనోభావాలు దెబ్బతీస్తే.. ఓట్లు ఎవరు వేస్తారని.. ఆయన మళ్లీ ఓటమి తథ్యమని తన మనసు చెబుతోంద ని మంత్రి వ్యాఖ్యానించారు. దీనిని కాపుల్లో చీలిక తెచ్చే ప్రయత్నంగా భావిస్తున్నామని అన్నారు. వారాహీ యాత్ర విఫలం అయిందని పవన్ కళ్యాణ్ కు ఉన్న అంతో ఇంతో గ్రాఫ్ పదింతలు కిందకు పడిపోయిందని మంత్రి వ్యాఖ్యానించారు. పవన్ను గోదావరి జిల్లాల కు పంపి ఓట్లు చీల్చలాన్న టీడీపీ వ్యూహం పారలేదన్నారు. చంద్రబాబు వైపు చేరాల్సిన అవసరం పవన్ కు ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. పొత్తులు ఎవరైనా పెట్టుకోవచ్చని.. కానీ పవన్-చంద్రబాబులది అపవిత్రమైన పొత్తు అని కాపులు భావిస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు.

# శ్యామ్ మృతిపై పోలీసుల రియాక్షన్ ఇది!

జూనియర్ ఎన్టీఆర్ అభిమాని శ్యామ్ మృతిపై రచ్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం ఇప్పటికే రాజకీయ రంగు పులుముకోవడంతో.. అటు వైసీపీ ఇటు టీడీపీ నేతల మధ్య పరస్పర ఆరోపణలు వెలుగుచూశాయి. ఈ మృతిపై విచారణకు ఎన్టీఆర్ తో పాటు ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పోలీసులు ఈ మృతిపై స్పందించారు. అవును... ఎన్టీఆర్ వీరాభిమాని మృతిపై పోలీసులు స్పందించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కడలివారి పాలెం నుంచి ఒక వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా సమాచారం వస్తే కొత్తపేట పోలీసులు రావులపాలెం సీఐ వెళ్లారని డీఎస్పీ తెలిపారు. అనంతరం సీన్ చూస్తే... ఒక వ్యక్తి మణికట్టు దగ్గర బ్లేడ్ తో కట్ చేసుకుని చీరతో ఫ్యాన్ కి ఉరి వేసుకున్నట్లుగా ఉందని అన్నారు. అప్పుడు ఆ వ్యక్తి జేబులు చెక్ చేస్తే... ఆ జేబుల్లో ఒక బ్లేడ్ తోపాటు ఫోన్ కూడా దొరికిందని డీఎస్పీ తెలిపారు. అతని పేరు మేడిశెట్టి శ్యామ్ గా గుర్తించినట్లు డీఎస్పీ చెప్పారు.
ఇతని పేరెంట్స్ గత పదేళ్లుగా తిరుపతిలో ఉంటూ తాపీ పని చేసుకుంటున్నారని అయితే ఈ వ్యక్తి గత మూడునెలలుగా కొత్తపేటలోని వాళ్ల పెద్దమ్మ ఇంటికి వచ్చి ఉంటున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా జరిపిన ప్రాథమిక దర్యాప్తులో... కేవలం వ్యక్తిగత కారణాలతోనే ఇతడు ఉరి వేసుకున్నట్లు తెలిసిందని డీఎస్పీ తెలిపారు. ఇదే సమయంలో తల్లితండ్రులు కానీ కుటుంబ సభ్యులు కానీ ఇతర అనుమానాలు ఏమీ వ్యక్తం చేయలేదని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రస్తుతం బాడీని పోస్ట్ మార్టం కి పంపాపని... ఆ రిపోర్ట్ వచ్చాక మరింత సమాచారం తెలిసే ఛాన్స్ ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా... ఈ ఆత్మహత్యకు సంబంధించి ఎవరివద్దైనా ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని సూచిస్తూ... దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందని తెలిపారు. కాగా




రాజకీయ రంగు పులుముకుంటున్నట్లు కనిపించిన ఈ వ్యవహారానికి సంబధించి వైసీపీ తాజాగా ట్విట్టర్ లో స్పందించిన సంగతి తెలిసిందే. ట్విట్టర్ లో మృతుడు శ్యామ్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ.. అతని సెల్ఫీ వీడియోని పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే!

## పదవీ విరమణ రోజున 65 తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి

ఢిల్లీ హైకోర్టు జడ్జి రికార్డు సృష్టించారు. పదవీ విరమణ రోజున ఏకంగా 65 కేసుల్లో తీర్పులు ఇచ్చారు. జస్టిస్ ముక్తా గుప్తాకు తన కెరీర్ లో సోమవారం చివరి పనిదినం. దీంతో ఆమె ఎన్నో ధర్మాసనాలకు నేతృత్వం వహించి వేగంగా తీర్పులు మంజూరు చేశారు. హత్యలు, అత్యాచార కేసులు, మరణశిక్ష పడిన ఖైదీలకు జీవిత ఖైదుగా తగ్గించడం వంటి తీర్పులు ఆమె జారీ చేసిన వాటిల్లో ఉన్నాయి. హైకోర్టు జడ్జిగా 14 ఏళ్లపాటు జస్టిస్ ముక్తా గుప్తా సేవలు అందించారు. చివరికి మంగళవారం రిటైర్మెంట్ తీసుకున్నారు. దీంతో సోమవారం ఢిల్లీ హైకోర్టు అత్యంత సందడిగా, రద్దీగా మారిపోయింది. ఒకే రోజు భారీ సంఖ్యలో కేసులు విచారణకు రావడంతో న్యాయవాదులు, కేసుల్లో నిందితులు, సాక్షులతో కోర్టు ప్రాంగణంలో సందడి నెలకొంది.

## అదానీ గ్రూప్ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టింది

కొన్ని నెలల క్రితం అదానీ గ్రూప్ పై హిండెన్ బర్గ్ రిపోర్ట్ సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూప్ సంస్థల స్టాక్స్ కుప్పకూలాయి. హిండెన్ బర్గ్ నివేదికపై తాజాగా అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ స్పందించారు. వాటాదారులకు ఇచ్చిన సందేశంలో... వ్యక్తిగత ప్రయోజనాల కోసం తమ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి హిండెన్ బర్గ్ తప్పుడు సమాచారాన్ని వండి వార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద ఫాలో ఆన్ పబ్లిక్ కు వెళ్తున్న సమయంలో హిండెన్ బర్గ్ తన నివేదికను వెలువరించిందని, సంస్థను అప్రతిష్ఠపాలు చేసేందుకు తప్పుడు, చౌకబారు ఆరోపణలు చేసిందన్నారు. ఈ నివేదిక నేపథ్యంలో అదానీ గ్రూప్ సంస్థల స్టాక్స్ ప్రభావితమయ్యాయన్నారు. దీంతో ఎఫ్‌పీవోను ఉపసంహరించుకోవాల్సి వచ్చిందన్నారు. ఇన్వెస్టర్లకు సొమ్మును తిరిగి ఇచ్చేశామని, హిండెన్ బర్గ్ నివేదికతో కంపెనీ అనేక ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. అదానీ గ్రూప్ స్టాక్ ధరలను ఉద్దేశపూర్వకంగా తగ్గించడం ద్వారా హిండెన్ బర్గ్ లాభాలను ఆర్జించిందన్నారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్ సమర్థవంతంగా తిప్పికొట్టిందన్నారు. సుప్రీం కోర్టు నియమించిన నిపుణుల కమిటీ కూడా అదానీ గ్రూప్ కంపెనీలు అవకతవకలకు పాల్పడలేదని తేల్చిందన్నారు. ఈ కమిటీ సమర్పించిన నివేదిక ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడానికి దోహదపడిందని చెప్పారు. కంపెనీ వెల్లడించిన వివరాల్లో లేదా నియంత్రణ పరమైన లోపాలు లేవని ఈ కమిటీ తేల్చిందన్నారు. మరో నెల రోజుల్లో సెబీ కూడా నివేదికను సమర్పించబోతుందని, తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామన్నారు.

## 20 లక్షల కోట్ల కుంభకోణం గ్యారెంటీ

**హైదరాబాద్ :** బీహార్‌లోని పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్షాల భేటీపై ప్రధాని నరేంద్ర మోదీ సెటైర్లు వేశారు. "ఈ మధ్య 'గ్యారెంటీ' అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. ఈ గ్యారంటీ అనేది అవినీతి గురించేనని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు బీజేపీ కార్యకర్తలపై పడింది. ఇది లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించిన హామీ" అని అన్నారు.
మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "కొన్ని రోజుల కిందట వాళ్లు (ప్రతిపక్షాలు) ఫొటో షూట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అందులో పాల్గొన్న వాళ్లను ఒకసారి గమనిస్తే.. ప్రతి ఒక్కరూ రూ.20 లక్షల కోట్ల కుంభకోణానికి గ్యారెంటీనే అని మీకు అర్థమైపోతుంది" అని ఎద్దేవా చేశారు. ఒక్క కాంగ్రెస్ మాత్రమే లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని విమర్శించారు.
"కొంతమంది తమ పార్టీ కోసమే బతుకుతున్నారు. తమ పార్టీకి మాత్రమే లబ్ధి చేకూర్చాలని చూస్తారు. వారికి అవినీతిలో వాటా, కమీషన్ వస్తుంది. కష్టపడాల్సిన అవసరం ఉండదనే ఈ దారిని ఎంచుకున్నారు" అని మోదీ ఆరోపించారు.
ఈ పార్టీలకు స్కామ్‌ల అనుభవం మాత్రమే ఉందని మోదీ ఎద్దేవా చేశారు. అందుకే స్కామ్‌లకు సంబంధించిన హామీలే ఆ పార్టీలు ఇవ్వగలవన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తించాలని కోరారు. మరోవైపు కుంభకోణం చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామనే మోదీ 'గ్యారెంటీ' కూడా ఉందని వివరించారు

## కేటీఆర్‌ను ప్రమోట్ చేస్తున్నట్లుగా ఉంది

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తన తనయుడు, ఐటీ మంత్రి కేటీఆర్ ను ప్రమోట్ చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మజ్లిస్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వంపై అసదుద్దీన్ ప్రశ్నల వర్షం కురిపించారు. అన్ని కులాలకు భవనాలు కట్టిన ప్రభుత్వం ఇస్లామిక్ సెంటర్ ను మాత్రం వదిలేసిందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ ఆసుపత్రి గురించి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. మెట్రో రైలును కూడా పాతబస్తీ వరకు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు ఎప్పుడూ ప్రజలకు దూరం కాకూడదని హితవు పలికారు. తెలంగాణలో మతతత్వం పెరుగు తోందని వ్యాఖ్యానించారు. మంత్రి కేటీఆర్ కేంద్రమంత్రులను కలవడంపై స్పందిస్తూ... ఇలా కలవడం మంచిదే అన్నారు.

## తెలంగాణ అభివృద్ధి సాధ్యమైనపుడు మహారాష్ట్రలో ఎందుకు కాదు?

- మొదటి పేజి తరువాయి

పరివర్తన్ పార్టీ అని కేసీఆర్ కొత్త నిర్వచనం చెప్పారు.
స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ 75 సంవత్సరాలలో 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ పాలించిందని కేసీఆర్ చెప్పారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన భాజాపా.. అందరికీ మీరు అవకాశం ఇచ్చారని చెప్పారు. రైతులకు మంచి చేయాలని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన ఉంటే వీళ్లలో ఎవరైనా చేయగలిగే వారని అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే లేని వాళ్లకు అధికారం కట్టబెట్టొద్దని అన్నారు. బీఆర్ఎస్ మాత్రమే రైతుల పక్షాన నిలుస్తుందని, అభివృద్ధి చేసి చూపెడుతుందని పేర్కొన్నారు. అప్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ ముందుకు వెళుతున్నామని కేసీఆర్ చెప్పారు.

## కేసీఆర్ బిడ్డ బాగుండాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయండి

- మొదటి పేజి తరువాయి

జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భోపాల్ లో నిర్వహించిన ఐదు రాష్ట్రాల బూత్ కమిటీల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారు. మరోవైపు, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందంటూ విపక్షాలు విమర్శిస్తున్న తరుణంలో మోదీ చేసిన వ్యాఖ్యలు ధాన్యతను సంతరించుకున్నాయి.

# మార్పు కోసం ఇంటింటికీ కాంగ్రెస్ పాదయాత్ర.





**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మార్పు కోసం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర జీడిమెట్ల డివిజన్ లోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్న భూపతి రెడ్డి స్థానికులు సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ - బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,మాజీ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,కుత్బుల్లాపూర్ మైనారిటీ సెల్ చైర్మన్ చాంద్ పాషా,భౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి,129 సూరారండివిజన్ అధ్యక్షులు నీలి రహ్మతుల్ల, మక్బూల్, జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ భవాని ,132 జీడిమెట్ల డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగలక్ష్మి,ఎఐసిసి హ్యూమన్ రైట్స్ యువజన అధ్యక్షులు ఇరుగు రాధ కృష్ణ,జంగారెడ్డి,కుమార్ పూర్ణచందర్,ధ్రువ,భాస్కర్, దుర్గా ప్రసాద్,చింతకింది సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు అరుణ్ రెడ్డి, లక్ష్మణ్,బండి సాయి,బండ నవీన్, దుబాయ్ మల్లారెడ్డి,మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూమి విషయంలో మాకు న్యాయం కావాలి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** దొడ్డ దామోదర్. అను నేను బీరప్ప నగర్ లో గత 15 సంవత్సరాల క్రితం నేను. తవసి. వెంకన్న మరో వ్యక్తి కలిసి ప్లాటు కొనుగోలు చేసాము.....

వెంకన్న కంటే ముందు నా యొక్క ప్లాటు చాపల పూలమ్మ తో రిజిస్ట్రేషన్ చేసుకున్నాను... మా ముగ్గురి ప్లాట్లు ను ఈ మధ్యకాలంలో తవిసి వెంకన్న కొలువగా ఒకపక్క ముగ్గురికి ఉండవలసిన ప్లాట్లు వెడల్పు ఉన్నప్పటికీ వెనకాల నాలుగు ఫీట్లు తగ్గింది . ఇదే తవసి వెంకన్న మా ఇంటికి వచ్చి మన ప్లాట్లు కొలిచాను వెనకాల నాలుగు ఫీట్లు తక్కువ వస్తుంది. మనం ముగ్గురం కలిసి దీన్ని సరి చేసుకోవాలని చెప్పాడు. నేను కూడా సరే చేసుకుందామని అన్నాను......

ఈ మధ్యకాలంలో మా ప్లాట్ మాకు ఉంది. అని చెప్పి నన్ను ఒకడినే నాలుగు ఫీట్లు ఓర్చుకోవాలని బెదిరిస్తున్నారు... నేను మున్సిపాలిటీలో పర్మిషన్ తీసుకున్నాను కోర్టు నుండి స్టే తీసుకున్నాను. యొక్క ఒక ఫీట్ భూమి పంచాయతీని కావల్సుకొని కొంతమంది స్థానిక రాజకీయ నాయకులు, విక్రం రెడ్డి ఎంపీటీసీ ,మరియు సిపిఎం యాకూబ్ పెద్దది చేయడం కోసం కొంతమందిని దీంట్లోకి లాగుతున్నారు....

ఈ నాలుగు ఫీట్ల భూమి పంచాయతీ లో ఎలాంటి సంబంధం లేనటువంటి.నాగపురి అశోక్ మంగలపల్లి వినయ్. ,మచ్చ. సోమయ్య ఈ పంచాయతీలోకి లాగడం వారి పేర్లను కావల్సుకొని చెప్పడం మంచి పద్ధతి కాదు... ఈ యొక్క పంచాయతీకి వారికి ఎలాంటి సంబంధం లేదు.. ఇది కొంతమంది కావల్సుకొని వారి పేర్లు చెప్పిస్తున్నారు... త్వరలో వారి పేర్లను కూడా నేను బయట పెడతాను... నేను నా భార్య వృద్ధులము. వెంకన్న అతని బామ్మర్ది(పొదుటూరి సోమన్న) తో మాకు ప్రాణభయం ఉంది అని 3 రోజులు ముందుగా పోలీస్ స్టేషన్ లో కూడా కంప్లయింట్ ఇవ్వడం జరిగింది.మా యొక్క ప్లాటును ఆక్రమించుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి తవసి వెంకన్న తన మనుషులు పై చట్టరీత్యా చర్య తీసుకుని మాకు న్యాయం చేయగలరని కోరుచున్నాము.

## కుషాయిగూడ డిపోలో రక్తదాన శిబిరం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :** కుషాయిగూ ఇ సి ఐ ఎల్ బస్టాండ్ లో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండి సజ్జనర్ ఆదేశాల అనుగుణంగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని డిపోలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా సుమారు 40 యూనిట్ల బ్లడ్ స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ పి చంద్రకాంత్ మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యతగా భావించి మావంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి చంద్రకాంత్, అసిస్టెంట్ మేనేజర్ రజిత, బాల్ రెడ్డి ఉద్యోగులు,పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా...

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి...



**ఎల్బీనగర్,శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీ పద్మావతి కాలనీలో డ్రైనేజ్ పైప్ లైన్ పగిలిపోయి మురుగునీరు రోడ్లపై చేరి ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి తెలిసిన వెంటనే కాలనీలో పర్యవేక్షించి సంబంధిత అధికారులతో డ్రైనేజీ పైపులను బాగు చేయాలని అధికారులకు సూచించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పైపులైను క్లియర్ చేసి మురుగునీరును కట్టడి చేయడం జరిగింది. త్వరలోనే శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీవాసులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, జిహెచ్ఎంసి ఎఇ చంద్రశేఖర్ రెడ్డి, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ అధ్యక్షులు మూర్తి, పద్మావతి కాలనీ సభ్యులు పాండు, జగన్, జిహెచ్ఎంసి ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, రవీందర్, జయసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 29న తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

- జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్

**నశుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం ఈనెల 29న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్బంగా రజాక్ మాట్లాడుతూ....ఈనెల 29న తారీఖున సాయంత్రం 4 గంటలకు జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరుకానున్నారు.కావున మద్దిరాల మండలం నుంచి జన సమీకరణకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## అధికసంఖ్యలో రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొనాలి...



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్లో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్తకురుమ మంగమ్మ శివకుమార్,ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని బాలరాజ్ గౌడ్ నివాసాలలో కలిసి మున్సిపాలిటీలో వార్డుల వారిగా పెద్ద ఎత్తున యువతచే రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని దానికి సంబంధించి త్వరగా మున్సిపాలిటీ వార్డుల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కింది స్థాయి వరకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ నియోజకవర్గం కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చారగొండ వెంకటేష్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మంకాల దాసు,జిల్లా అధికార ప్రతినిధి కొంద్రు ప్రవీణ్ కుమార్, ఎర్రుల రాజు,సురేష్,విక్రమ్, నవనీత్,రూపేష్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిఐ ఆధ్వర్యంలో క్విజ్ కాంపిటేషన్



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో మంగళవారం ఆర్బిఐ ఆధ్వర్యంలో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్ లో బాల్కొండ, మెండోరా , ముప్కాల్ మండలాలలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. యు బి ఐ బ్రాంచ్ మేనేజర్ గణేష్ దేశ్ ముఖ్, కే. సంధ్యారాణి లు ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ బాల్కొండ విద్యార్థినులు సుహానా బేగం ,ఎం.సాయి శివాని, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ కిసాన్ నగర్ విద్యార్థులు ఎం.కళ్యాణ్, వి. మంజు భార్గవ్ , తృతీయ బహుమతి కేజీబీవీ మెండోరా విద్యార్థులు ఏ .ధరణి, జి. మధులత విద్యార్థులకు రావడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో జడ్పిహెచ్ఎస్ బాల్కొండ ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఇందిరా,వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర లో బిఆర్ఎస్ పర్యటనలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్





**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు మహారాష్ట్ర పర్యటనలో వారితో పాటుగా రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, %దీ=ూ% పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్, %దీ=ూ% పార్టీ రాష్ట్ర యువ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి పర్యటనలో భాగంగా ఈరోజు పండరిపూర్ లోని ప్రముఖ శ్రీ విట్ఠల్ రుక్మిణీ దేవీ ఆలయం మరియు తుల్జాపూర్ లోని శ్రీ తుల్జా భవాని అమ్మవారిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ జాజాలా సురేందర్ తో కలిసి పోచారం భాస్కర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించిన. పోచారం భాస్కర్ రెడ్డిఅంతకు ముందు సర్కొలి లో జరిగిన %దీ=ూ% పార్టీ బహిరంగ సభకు నాయకులతో కలిసి పోచారం భాస్కర్ రెడ్డి హాజరయ్యారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



**శుభ తెలంగాణ :**నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని నాగూర్ బి గ్రామం నుండి సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు కాశీనాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి సిహెచ్ పండరి ఆధ్వర్యంలో మంగళవారం రోజు పిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి సమక్షంలో సుమారు 50 మంది బిఆర్ఎస్ నాయకులు 20 కుటుంబ సభ్యుల కాంగ్రెస్ పార్టీ లో చేరారు అనంతరం పట్లోళ్ల సంజీవ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరి నుండి పోడు భూముల సమస్యలు, పట్టాల పంపిణీ, డబుల్ బెడ్రూం ఇల్లు ఇలా అనేక సమస్యల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలను మోసం చేసి గిరిజన బడుగు బలహీన వర్గాల సమస్యలు, ప్రజల బతుకులు మారాలంటే మళ్ళీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని వారు రాబోయే రోజు కాంగ్రెస్ ది అని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్పూర్తితో కర్ణాటక లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తరువాత అదే ఊపు తెలంగాణ రాష్ట్రంలో మన నారాయణఖేడ్ నియోజకవర్గం మొదటి స్థానం ఉ%శీ%టుంది అని గ్రామ యువత మరియు సీనియర్ నాయకులు చేరికలు జరుగుతుంది అని వారికీ అని విధాలుగా మేము అండగా ఉంటాము ఏ కష్టం వచ్చిన 24గంటలు మా ఇంటి తలుపులు తెరిచి ఉంటాయి అని వారు తెలిపారు .మరియు నారాయణఖేడ్ మరియు తెలంగాణా లో %ఎతీం% నాయకులు చేస్తున్న అవినీతి ని ప్రజల కు వివరిస్తాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో . బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి. శంకర్ సెట్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ల,సద్దాం, హనండ్లు రాజేష్ కౌన్సిలర్ లు శంకర్ ముదిరాజ్ సంగం అధ్యక్షులు. రంకిషన్ నాయక్. లక్ష్మణ్,కృష్ణ, పండరి పాటిల్ ఇందులో కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు వగ్గే సుమంత్ వాగ్గే శరణప్ప, రసుల్ సబ్,ఖలీల్ సబ్ మహమ్మద్ సబ్,మైనిద్దిన్,అలిం, హైమధ్ బీ,మౌలన్ బీ,కరీబీన్,సుల్తాన్, మొహమ్మద్ హనీఫ్,గోవింద్,రాజు,మెత్రి బుమన్న,బాలు,నగప్ప సొరలి,మనోహర్,రశు,భిమప్ప, పవర్ కిషన్ నాయక్ నందేవ రాథోడ్,భాస్కర్,శివరాం,గ్రామ నేతలు. తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా తహసీల్దార్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల నిరసన



- పెద్ద ఎత్తున హాజరైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు
- వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జర్నలిస్టు సంఘాలు
- సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాం.. అదనపు కలెక్టర్

(మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శుభ తెలంగాణ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ నేత్రం జర్నలిస్టు సత్యనారాయణ ను అసభ్య పదజాలంతో మనోభావాలు దెబ్బతీసే విధంగా కాప్రా తాసిల్దార్ అనిత దూషించడంపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వాస్తవాలు ప్రచురిస్తే దూషిస్తారా అంటూ నిలదీశారు. తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం జవహర్ నగర్ జర్నలిస్టులు ముందుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి నల్ల బ్యాడ్జీలు ధరించి కాప్రా తాసిల్దార్ వ్యాఖ్యలకు నిరసన ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్లకార్డులతో వాస్తవాలు ప్రకటిస్తే నోటీసుల, కాప్రా తహసిల్దార్ మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై కాప్రా తాసిల్దార్ అనిత అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. తాసిల్దార్ అనిత నిర్లక్ష్య వైఖరి వలన కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని , వాటిని బహిర్గతం చేస్తే నోటీసులు జారీ చేస్తూ కేసులు పెడతామని హెచ్చరించడం హేయమైన చర్యగా వర్ణించారు. ఇలాంటి ఘటనల పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బిజిలి టీవీ సీఈవో రవీందర్ మాట్లాడుతూ తహసిల్దార్ గా అనిత బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కోట్ల విలువ చేసే భూములు అన్యాక్రాంతమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సత్యనారాయణ పై కాప్రా తహసిల్దార్ అనిత చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు సదాచారి మాట్లాడుతూ అణ్యాక్రాంతమైతున్న ప్రభుత్వ భూముల వివరాలను బయటకు తీసుకొస్తే జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కాప్రా తాసిల్దార్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి కాప్రా తాసిల్దార్ వ్యవహారాలపై విచారణ జరిపించాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ ఆర్డిఓతో సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన బోరు మోటార్ ను ప్రారంభించిన సర్పంచ్.



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కేంద్రంలోని మైనార్టీ స్మశాన వాటికలో పిట్లం గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి నూతన బోరు బావినీ గ్రామపంచాయతీ నిధుల నుండి వేయించారు అనంతరం పంచాయతీ సిబ్బంది చేత కొత్త బోరు మోటర్ ను బిగింపజేసి నీటి మోటారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి వచ్చినప్పుడు కడుక్కోవడానికి వెళ్లాలంటే నీటి సమస్య ఉండేదని చాలా ఇబ్బందిగా మారిందని వారు తెలిపారు. ఇక సమస్య తీరిపోయిందని వారు సంతోషించారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు గ్రామ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కరీం మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పాలు తయారు చేస్తున్న ముగ్గురి అరెస్ట్

- యదేచ్చగా కల్తీ పాలు ... గుట్టురట్టు చేసిన పోలీసులు
- ముగ్గురు వ్యక్తుల అరెస్టు, ఒక వ్యాన్, రసాయన పదార్థం,పాల పొడర్ స్వాధీనం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ పాలు తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ మైబెల్లి తెలిపిన వివరాలు ప్రకారం ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్ ఎదురుగా గల పంచర్ షాప్ వెనకాల ముగ్గురు వ్యక్తులు కల్తీ పాలను తయారు చేస్తుండగా పట్టుకున్నామని తెలిపారు.సంఘటన ప్రదేశంలో 5 నిండుగా ఉన్న 40 లీటర్ల కాన్లు ,నాలుగు 20 లీటర్ల కాన్లు,ఒక కేజీ బరువు గల స్కిమ్ముడ్ మిల్క్ పొడర్ ప్యాకెట్లు మూడు,32 పాల పొడర్ ఖాళీ ప్యాకెట్లు, ఒక చిన్న క్యాన్లో పాల తయారీకి వాడే ప్రమాదకరమైన రసాయన పదార్థం,పాలను తరలించే టీఎస్ 07 యుజి 5867 నెంబర్ గల మహేంద్ర కంపెనీకి చెందిన గూడ్స్ వాహనంను స్వాధీన పరుచుకున్నామన్నరు.కల్తీ పాలను తరలించడానికి ప్రయత్నం చేస్తుండగా పక్క సమాచారంతో పట్టుకోవడం జరిగిందన్నారు.దాదాపు 260 లీటర్ల పైగా పాలు ఉన్నాయని తెలిపారు.నిందితులు ఇబ్రహీంపట్నం మండలం చర్లపల్లి పటేల్గూడ గ్రామానికి చెందిన సొంత అన్నదమ్ములు సుబ్బురు సురేందర్ వయసు 40, సుబ్బురు సుధాకర్ వయస్సు 37,అదే గ్రామానికి చెందిన కోడూరి సాయికిరణ్ వయస్సు 20 సంవత్సరాలుగా గుర్తించి, నిందితులను అదుపులోకి తీసుకొని 420,272 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి,నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు.విచారణ కొనసాగిస్తున్నామని,నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,125 గాజులరామారం డివిజన్ లోని హజ్రత్ సయ్యద్ షాహ్ అలీ బాబా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్ సమర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి

అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా మస్జిద్ లలో ఉండే ఇమామ్ సాబ్ మరియు మౌజ సాబ్ లకు బక్రీద్ తోఫా అందచేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి

ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ సమీర్ ఖాన్,మైనారిటీ సెల్ నాయకులుఖాజాభాయ్ ,అల్తాఫ్,రియాజ్,మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా లిటరసీ స్కూల్ చిల్డ్రన్ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల నిర్వహణ.



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఆల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్షియల్ లిటరసీ స్కూల్ చిల్డ్రన్ )వారి సౌజన్యంతో ఈరోజు పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జుక్కల్ పెద్ద కొడంగల్ నిజాంసాగర్ మరియు పిట్లం మండలాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించడం జరిగింది అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవిసింగ్ ,పిట్లం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ముఖేష్ కుమార్ మీనా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు మరియు ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి ఉపాధ్యాయులు రాందాస్, రమేష్, కమల, కల్పన మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

## తక్కలపల్లి సర్పంచ్ కంబాలపల్లి సంతోష



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తక్కలపల్లి సర్పంచ్ కంబాలపల్లి సంతోష అన్నారు.యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో మొదట గ్రామ కార్యదర్శి వార్షిక నివేదికను చదివి వినిపించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలో ఉండే సమస్యలను పరిష్కరించుకోవడమే గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. వానకాలం రావడంతో గ్రామాల్లో ఎక్కడ వాటర్ నిలవకుండా చూసుకునే విధంగా పారిశుద్ధ కార్మికులకు తెలపడం జరిగింది. వీధిలైట్ల లేనిచోట్ల ఏర్పాటు చేయడం అలాగే మిషన్ భగీరథని వాటర్ ప్రజలకు అనుకూలంగా ఎక్కువ నీళ్లు వచ్చే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానం చేశారు.గ్రామపంచాయతీ నుండి కొండేజు నిర్మలమ్మ ఇంటి నుండి పెంట రెడ్డి ఇంటి వరకు యూజుడి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. తద్వారా పనులను త్వరగాక పూర్తి పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు తెలిపారు.వాన కాలం కావడంతో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.. గ్రామ సమగ్ర అభివృద్ధికై ప్రణాళిక మేరకు అన్ని అభివృద్ధి పనుల్ని పూర్తి చేశామని ఈ క్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం,వార్డు సభ్యులు మారేడు పెల్లి మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది గడల సురేష్,మల్కాపురం వెంకటేష్, కొండోజు సురేష్, కొండూరు నిర్మలమ్మ ,కొండోజు అంజమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ భరోసాగా ఉంటుంది.

- అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి పరామర్శ.
- డా,,మురళి నాయక్.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండలంలోని ఊట్ల గ్రామ పంచాయతీ పరిధిలో సరస్వతి నగర్ లో మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డా,,మురళి నాయక్ గడపగడపకు పర్యటించి నిరుపేద కుటుంబాలను కలిసి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సొంత ఇండ్ల నిర్మాణానికి 5.లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని వారికి ధైర్యం కల్పించి భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఊట్ల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల చంద్రయ్య కుమారుడు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తోడుగా నీడగా ఉంటుందని ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ కారదర్శి అరె.వీరస్వామి,పూజారి శంకర్, చీకటి శీనువాస్,గూడూరు మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హెచ్ శివ,పొనుగోడు గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ,వాసం వీరస్వామి,కుంజ సమ్మయ్య, బుర్కా బుచ్చి,రాములు గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం దాతలు కృషి ప్రశంసనీయం



**శుభ తెలంగాణ :**ప్రభుత్వ పాఠశాలలో చదివేది బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు వారి విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం ప్రశంసనీయమని ర్యాకల్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు . మంగళవారం చిన్నపిల్లల వైద్యులు, లయన్స్ సభ్యులు నారాయణ సతీమణి డాక్టర్ అరుణ శ్రీ పుట్టినరోజు సందర్భంగా పది వేల విలువ గల నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర విద్యాసామాగ్రిని ర్యాకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా ర్యాకల్ ఉన్నత పాఠశాల కోసం దాతలు ముందుకు వస్తున్నారని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఇబ్బందులు తొలుగుతున్నాయన్నారు. అదేవిధంగా విద్యార్థులలో చాలా మార్పు వచ్చిందని చదివే లక్ష్యంగా రాత్రివేళ చదువులతో ముందుకు సాగుతున్నారని వారిని నిరంతరం ప్రోత్సహిస్తున్న దాతల అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ నారాయణ , డాక్టర్ అరుణ శ్రీ, ఉపాధ్యాయులు హనుమాన్లు , నర్సింలు , దత్తు , లక్ష్మణ్ , పాండు , భూమయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఆశ్రమ పాఠశాల ముందు పిడిఎస్యు ధర్నా

- ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్




**మహబూబాబాద్ జిల్లా బయ్యారం శుభ తెలంగాణ :**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు బయ్యారం మండల ఆధ్వర్యంలో ఇర్సులాపూరం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఆశ్రమ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకొని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, పాఠశాల గదులు సరిపడాలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారని అన్నారు. చాలీచాలని నిధులతో మధ్యాహ్నం భోజనం పెడుతున్నారని. మధ్యాహ్నం భోజనానికి అధిక నిధులు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్ గదులను రోజువారిగా శుభ్రపరచాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రమోదర, బేతమల్ల చరణ్ తేజ్, ప్రవీణ్, మనోహర్, సాగర్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com